నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం 05 ఏప్రిల్ 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# ప్రజలు ఆహ్వానించే తీరు అమోఘం

- మీ ఉజ్వల భవిష్యత్తుకు నేను హామీ ఇస్తున్నా
- మూలాపేట ప్రాంతాల్లో పర్యటిస్తుంటే చాలా సంతోషంగా ఉంది..
- మనం చేసిన అభివృద్ధే శాశ్వతంగా నిలిచిపోయింది
- మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి నారాయణ
- 39,40 డివిజన్లలో నారాయణ పర్యటన
- పెద్ద ఎత్తున స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు..





**నెల్లూరు సిటీ ( మేజర్ న్యూస్)** ప్రజలు ఆహ్వానించే తీరు అమోఘమని, మీ ఉజ్వల భవిష్యత్తుకు నేను హామీ ఇస్తున్నానని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. గురువారం ఆయన 40,39 డివిజన్లలోని మూలాపేట తదితర ప్రాంతాల్లో పర్యటించారు. డివిజన్ నాయకులు , కార్యకర్తలు, ప్రజలు నారాయణకు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లిన నారాయణ.. ప్రజల సమస్యలను సావధానంగా విన్నారు. మనం ప్రభుత్వం వచ్చాక ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. మూలాపేట దేవాలయం, తదితర ప్రాంతాల్లో పర్యటించినప్పుడు.. దేవాలయాల అభివృద్ధికి మనం చేసిన పనులు శాశ్వతంగా నిలిచిపోయాయన్నారు. మనం చేసిన పనులే ఇప్పటికీ ప్రజలకు గుర్తున్నాయన్నారు. నేను మంత్రి గా ఉన్నప్పుడు ఇక్కడి ప్రజలు ఓసారి మా ప్రాంతానికి రండి సార్ అన్నారని, అక్కడికి వెళితే దోమలు, దుర్గంధమైన వాసన వెదజల్లుతుందన్నారు. ఈ వాసన భరించలేకపోతున్నామని చెప్పారన్నారు. అక్కడిక్కడే

మిగతా 2లో

## చిప్పకూడు తినలేదు...జైలుకెళ్ళలేదు... కేసులు పెట్టించుకోలేదు....

-ఆత్మకూరులో అభివృద్ధిపై చర్చకు సవాల్
-ప్రతిపక్షఅభ్యర్థులపై విరుచుకుపడ్డ "ఆనం"





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాజకీయాల్లో 45సంవత్సరాలుగా కొనసాగుతున్నా37సంవత్సరాలు శాసనసభ్యుడుగా, 15సంవత్సరాలు మంత్రిగా ఉన్నా ఏనాడూ అవినీతి ఆరోపణలు ఎదుర్కోలేదని, జైలుకు వెళ్ళలేదని, చిప్పకూడు 16నెలలు తినలేదని, కేసులు పెట్టించుకోలేదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ

మిగతా 2లో

## రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కాంగ్రెస్ తోనే సాధ్యం.....

ఉదయగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సోము అనిల్ కుమార్ రెడ్డి.



**ఉదయగిరి (మేజర్ న్యూస్)**రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కాంగ్రెస్తోనే సాధ్యమని ఉదయగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోము అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం ఉదయగిరిలో అయిన విలేకరులతో మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం లో కాంగ్రెస్కు ప్రత్యేక ఓటు బ్యాంకు ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నభినం చేస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాహుల్ గాంధీని ఎన్నో ఇబ్బందులు గురిచేసిందన్నారు యొక్క ఖాతాలను సీజ్ చేసిన ఘనత బిజెపికి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు రాష్ట్రాన్ని విడగొట్టేందుకు చంద్రబాబునాయుడు లేఖలు ఇచ్చారని ప్రత్యేక హెూదా కావాలంటే 16 మంది ఎంపీలను గెలిపించాలని ప్రత్యేక హెూదా తీసుకువస్తానని జగన్ చెప్పారని అవి అమలు కొంచెం దాఖలాలు లేవన్నారు.జగన్ చంద్రబాబు నాయుడు ఇద్దరూ కేంద్ర

మిగతా 2లో

## నెల్లూరు రూరల్ లో వైసీపీకి షాక్

... నేడు తెలుగుదేశం పార్టీలో చేరనున్న మాజీ కార్పొరేటర్ మల్లెబోయిన వెంకటేశ్వర్లు
... టీడీపీలోకి ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు (మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికలు సమీపించే కొద్ది నెల్లూరు రూరల్ లో కోటంరెడ్డి సోదరులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. మాజీ కార్పొరేటర్ 26వ డివిజన్ వైసీపీ ఇంచార్జ్ మల్లెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్ గురువారం సాయంత్రం ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. స్థానిక వెంకటరెడ్డి నగర్ లో గురువారం సాయంత్రం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి వారి నివాసానికి వెళ్లి వెంకటేశ్వర్లు యాదవ్ ను టీడీపీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మరింతమంది తెలుగుదేశం పార్టీల చేరుతారు అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ 160 స్థానాలు గెలుచుకొని అధికారంలోకి

మిగతా 2లో

# చిప్పకూడు తినలేదు...జైలుకెళ్ళలేదు... కేసులు పెట్టించుకోలేదు....





ఆర్థికశాఖామంత్రి, వెంకటగిరి శాసనసభ్యులు, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి పేర్లుచెప్పకుండా ప్రతిపక్ష ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులపై విరుచుకుపడ్డారు. తీవ్రంగా విమర్శల వర్షం కురిపించారు. సవాల్ విసిరారు. గురువారం ఆత్మకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బిజెపి, తెలుగుదేశం ఆత్మీయసమావేశంలో రామనారాయణరెడ్డి ప్రసంగించారు. నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి అధ్యక్షతన బిజెపి జాతీయ, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ,మండల నాయకులు, తెలుగుదేశం ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, తెలుగుదేశం వివిద స్థాయిల నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రామనారాయణరెడ్డి మాట్లాడుతూ కొందరు ఇటీవల అభివృద్ధి విషయం, ఇతర ఆరోపణలతోకూడిన విమర్శలు చేస్తున్నారని, వారిలాగా తానుకానీ, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికానీ అవినీతికి పాల్పడలేదని, దోపిడీలకు పాల్పడలేదని, జైలు కెళ్ళలేదని, వేయని రోడ్డుకు దాదాపు125కోట్ల రూపాయల బిల్లులు చేసుకొని దిగమింగి క్రిమినల్ కేసులు పెట్టించుకోలేదని ఆయన తీవ్రంగా వారిపై విరుచుకుపడ్డారు. వేమిరెడ్డికి, తనకు రాజ్యసభమేట్లు, శాసనసభమేట్లే తప్ప జైల్‌మేట్లు, కేస్‌మేట్లం కాదని, ఏ2గా ఎందుకు జైలుకు వెళ్ళారో, కేరళలో ఎందుకు క్రిమినల్ కేసు అయిందో చెప్పగలనా అని ఆయన ప్రశ్నించారు. ఆత్మకూరులో అభివృద్ధి జరగలేదంటున్నారని, 3దశాబ్దాలుగా ఆత్మకూరు నియోజకవర్గంలో ఆనం కుటుంబానికి అనుబంధం ఉందని, ఆనం సంజీవరెడ్డిని, ఆనం వెంకటరెడ్డిని, తనను ఆదరించారని, దాంతో 3వతరంగా తాను శాసనసభ్యుడుగా ప్రాతినిధ్యం వహించిన సమయంలో మంత్రిగా ఉంటూ ఈప్రాంత అవసరాలు, శాశ్వతప్రయోజనాలు ఆశించి వేలాదికోట్ల రూపాయలతో విద్య,వైద్యం, ఆరోగ్యం, సాగు,తాగునీరు, రోడ్లు తదితర మౌళికవసతులు, అనేక విద్యాసంస్థలు, మున్సిపాలిటీ, రెవిన్యూడివిజన్ కార్యాలయం, సబ్‌కోర్టు తదితరాలను సాధించానని, ఈ అభివృద్ధిపై చర్చకు ప్రతిపక్షనేతలు సిద్ధమా అని ఆనం సవాల్ విసిరారు. అవినీతి విషయంలో కూడా చర్చకు సిద్ధమా అని ఆనం సవాల్ విసిరారు. సిద్ధాంతాలు కాకుండా రెడ్లు అంటూ కులరాజకీయాలు చేయడం సిగ్గుచేటుఅని, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,తానూ రెడ్లమేనని ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరు మెట్టప్రాంతం, వెనుకడిన ప్రాంతంఅని, వెనుకబాటుతనం తప్పించాలన్న ఆలోచనతో నాడు అభివృద్ధి కార్యక్రమాలు సాధించానని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. అవకాశాలు వచ్చినా వినియోగించుకునేవారు లేకపోగా తాను మాత్రం మళ్ళీ తాను ఇక్కడ పోటీచేస్తానని, ఆదరణ అవసరమని యోచించకుండా అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నానని, ఆత్మకూరులో అభివృద్ధిని పరుగులు తీయించానని ఆనం వెల్లడించారు. ఆత్మకూరుకు ఒక్క పరిశ్రమ రాగా నారంపేటవద్ద ఏర్పాటవుతుందని, ఉద్యోగాలు లభిస్తాయని అందరూ ఆశలు పెట్టుకోగా తనకు తెలియకుండా నాటి పరిశ్రమలు మంత్రి ఆత్మకూరుకు తీసుకెళ్ళారన్న అపవాదుతో ఆపరిశ్రమను బద్వేలు ప్రాంతానికి తరలించారని, దాంతో ఇక్కడ అందరి ఆశలు అడియాశలుకాగా అక్కడ ఆపరిశ్రమకు 2వేల ఎకరాలు భూమిని ఉచితంగా ప్రభుత్వం ఇవ్వాల్సి వచ్చిందని, విద్యుత్, ఇతర సబ్సిడిలు వురసి 1800కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగమైందని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అత్యంత సౌమ్యుడు, ప్రజాసేవాపరాయణుడు అని, ఆయనను ఎంపిగా, తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వాలు ఏర్పడడం ఖాయమైనందున ఇరువురం ఆత్మకూరు శాశ్వత అభివృద్ధికి కృషి చేస్తామని, ఇప్పటికే ఈనియోజకవర్గంలో రెండు జాతీయరహదారులున్నాయని, మరొకటి ఏర్పాటుకానుందని, గతంలో తనవంతుగా కృషిచేసిన నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గంకు వైసిపి ప్రభుత్వం తనవాటా నిధులు ఇవ్వనందున ఈదపా ఇరువురం పూర్తిచేయిస్తామని, జాతీయరహదారులు, రైల్వేలైన్ ఏర్పాటైతే ఎలాగో సోమశిల జలాశయం ఉన్నందున నీటివసతి ఉంటుందని, దగదర్తివద్ద ఎయిర్‌పోర్టు నిర్మాణం జరగనుందని, దాంతో ఆత్మకూరుకు పరిశ్రమలు అధికంగా తేగలమని ఆనం వెల్లడించారు.

**ఆత్మకూరుకు “ఆనం”వరం -వేమిరెడ్డి**

ఆత్మకూరు నియోజకవర్గానికి ఆనం రామనారాయణరెడ్డి ఒక వరమని, గతంలో ఆయన సాధించిన అభివృద్ధి రికార్డు అని నెల్లూరు తెలుగుదేశం ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆనం కుటుంబానికి రాజకీయఅవగాహన, అనుభవం అధికమని, అభివృద్ధి, సమస్యల పరిష్కారం ఆకుటుంబనేతలకే సాధ్యమని వేమిరెడ్డి పేర్కొన్నారు. బిజెపి, జనసేన, తెలుగుదేశం ఉమ్మడి కూటమి అభ్యర్థులుగా పోటీచేయనున్న ఎంపిగా తనను, ఎమ్మెల్యేగా ఆనంను ఆదరించి సైకిల్‌గుర్తుపై ఓట్లేసి విజయం చేకూర్చేలా మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పట్టుదలగా శ్రద్ధగా కృషిచేయాలని వేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డి కోరారు.

**ఆనం,వేమిరెడ్డిల విజయానికి అహర్నిశలు శ్రమించాలి**

బిజెపి జాతీయ,రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, పి.సురేంద్రరెడ్డి, కుడుముల సుధాకర్‌రెడ్డి, కంది మల్లికార్జునరెడ్డిలు ప్రసంగించారు. ఉమ్మడి అభ్యర్థులుగా పోటీచేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఎంపిగా, ఆనం రామనారాయణరెడ్డిని శాసనసభ్యులుగా గెలిపించేందుకు మిత్రపక్ష బిజెపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పట్టుదలగా చిత్తశుద్ధితో కృషి చేయాలని, కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమపథకాలు, వేమిరెడ్డి, ఆనంల గుణగణాలుసమర్థతలను ప్రజలకు వివరించాలని, రాష్ట్రంలోని దుర్మార్గపు,దుష్టపాలన సాగిస్తున్న వైసిపి పార్టీ పాలనకు చరమగీతం పాడాలని వారు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆనం,వేమిరెడ్డిలకు వారు ఘనస్వాగతం పలికారు. ఇద్దరు నాయకులను శాలువాలు, పుష్పగుచ్చాలతో సన్మానించి ఘనస్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో బిజెపిజిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, బిజెపి నాయకులు కాకు విజయలక్ష్మి, కరటంపాటి సుధాకర్, వాసిపల్లి సుధాకర్‌రెడ్డి, ఉప్పులూరు నరశింహులునాయుడు, కిన్నెర నరశింహరావు,యువమోర్చానాయకుడు సాంబశివారెడ్డి, ప్రముఖఅధ్యాత్మికవేత్త సోమవరపు యానాదిరెడ్డి, జబర్దస్ కిర్రాక్ ఆర్‌కె, తెలుగుదేశం నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, సుంకరపెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, మద్దినేని నారాయణ,దాసరి మధుసూధనరావు, బాలకృష్ణ, కాపా వెంకటసుబ్బయ్య గోరీషబ్బీర్, తోడేటి వెంకటయ్య, కాటంరెడ్డి నారశింహారెడ్డి, శాఖమూరు సుబ్బారావు, ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, బిజివేముల ఓబుల్‌రెడ్డి, దోర్నాదుల సురేష్‌బాబు, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, తోట సుబ్బారావు, పలువురు ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# ప్రజలు ఆహ్వానించే తీరు అమోఘం



అధికారులను పిలిపించి కోనేరు అభివృద్ధి పనులను సర్వాంగ సుందరంగా చేయిచామన్నారు. ఈ రోజు అది బ్రహ్మాండంగా ఉందన్నారు. ప్రజలకు సేవ చేస్తే మరచిపోరు అనేదానికి ఒక నిదర్శమన్నారు. ఈ పరిసరాల్లో చూస్తే అప్పటి రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయని.. తెలుగుదేశం ప్రభుత్వంలో రోడ్లు ఎంతో చక్కగా నిర్మించామన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మొత్తం పూర్తయిపోయింది. ఒక్క కనెక్షన్లు ఇచ్చి ఉంటే ఎంతో బాగుండేదన్నారు. మళ్లీ రోడ్లు పగులగొడతారనే వదంతాలను ప్రజలు నమ్మొద్దన్నారు. రోడ్లు ఎక్కడా పగులగొట్టేది లేదన్నారు.

**పింఛన్ల విషయంలో అబద్ధపు ప్రచారాలు నమ్మొద్దు**

పింఛన్ల విషయంలో అబద్దపు ప్రచారాలు నమ్మవద్దునని మాజీ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. 2024లో అత్యధిక స్థానాల్లో టీడీపీ విజయ ఢంకా మోగించనుందన్నారు. ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని సైకిల్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## నెల్లూరు రూరల్ లో వైసీపీకి షాక్

రావడం ఖాయం అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత కోడూరు కమలాకర్ రెడ్డి రాజా నాయుడు మమతారెడ్డి స్థానిక కార్పొరేటర్ పురుషోత్తం శివాచారి, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ప్రత్యేక హెూదా

# కాంగ్రెస్ తోనే సాధ్యం.....

ప్రభుత్వానికి దాసోహం అయ్యారు అన్నారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేసి కూర్చుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్రజలకు ఎంత మేలు చేస్తాయని అవే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తాయన్నారు.కాంగ్రెస్ పార్టీ గెలిస్తే స్థానిక ప్రత్యేక హెూదా వచ్చినట్టేనని ఎన్నో పరిశ్రమలు రాష్ట్రానికి వస్తాయని నిరుద్యోగ సమస్య తీరుతుంది అన్నారు.కాంగ్రెస్ ప్రవేశపెట్టే మేనిఫెస్టో రైతులకు బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు ఇచ్చే కురుస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరేంద్ర చౌదరి విజయ్ కుమార్ బాబురావు కాలేశా తదితరులు పాల్గొన్నారు.

## ఆనం ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరిక



**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** అనంతసాగర్ మండలం బొమ్మ వరం అగ్రహారం గ్రామంలో గురువారం ఆనం ఆధ్వర్యంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు టిడిపిలోకి చేరారు. ఓ వివాహ వేడుకకు ఆనం గ్రామానికి వెళ్లారు. సందర్భంగా 15 కుటుంబాలకు చెందిన వారు ఆనం చేత పార్టీ కండువా వేసుకుని టిడిపికి జై కొట్టారు. విశేషం ఏమిటంటే మండల సచివాలయాల కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి ఇంటి పేరి ట వారే ఎక్కువగా పార్టీ తీర్థం పుచ్చుకోవడం గమనార్హం. కార్యక్రమంలో ఆనం కైవల్యా రెడ్డి, ఆనం మురళి రెడ్డి, మెట్టుకూరు కృష్ణారెడ్డి, తెలుగు యువత అధికార ప్రతినిధి గూడూరు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డికి భారీ షాక్ ఇస్తున్నా అనుచరులు.



**బోగోలు మేజర్ న్యూస్:-** బోగోలు మండలం నాగులవరం పంచాయతీకి చెందిన మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అనుచరుడు మాజీ సర్పంచ్ గణేశం రమేష్ రెడ్డి,వారి అనుచరులు కంచర్ల మాధవి,చీమల ప్రవీణ్ వార్డు మెంబర్,గన్నవరపు వంశీ ఉప్పు మహేష్,టిడిపిలో చేరికలు.ముసునూరు ఎన్నికల ప్రచారంలో ఉన్న టిడిపి,జనసేన,బిజెపి,ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రమేష్ రెడ్డికి మరియు ఆయన అనుచరులకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.విష్ణువర్ధన్ రెడ్డి వైసీపీ లోకి వెళ్లాలన్న నిర్ణయాన్ని ఇప్పటికే అనేకమంది అనుచరులు వ్యతిరేకిస్తున్నారు.విష్ణువర్ధన్ రెడ్డి వర్గీయుల్లో మెజారిటీ వర్గం ప్రతాప్ కుమార్ రెడ్డితో కలవడానికి వ్యతిరేకిస్తున్నారు.

### ఒకటో తేదీ అందించాల్సిన నిధులు మూడవ తేదీ దాకా అందించకపోతే అది ప్రతిపక్షాల కుట్ర ఎలా అవుతుంది



**నెల్లూరు మేజర్ న్యూస్** రాష్ట్రవ్యాప్తంగా ఈ రెండవ రోజుకి 90% పైన పంపిణీ చేసే అవకాశం ఉంది ప్రజలు ఆందోళన కు గురి కావొద్దు నెల్లూరు సిటీ పాత పెద్ద హాస్పిటల్ వద్ద గల సచివాలయాలను జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ సందర్శించి పెన్షన్లకు ఏమేరకు పంపిణీ జరుగుతున్నాయే విచారించారు. ఈ సందర్భంగా వారు మీడియా తో మాట్లాడుతూ ఉపాధ్యాయులతో మద్యం అందించగలిగిన ఈ ప్రభుత్వం సచివాలయంలో ఉన్న పదిమంది ఒక రోజులో 50% పెన్షన్ ఇవ్వగలిగితే వారందరూ ఉపయోగిస్తే ఒక అరగంట లో రాష్ట్రవ్యాప్తంగా కూడా పెన్షన్లు పంపిణీ చేయగల పరిస్థితి ఉంది.. ఇక్కడ దాదాపు 10 సచివాలయాలను సందర్శించాం మొదటి రోజు రెండు గంటల పైన కొన్నిచోట్ల పంపిణీ స్టార్ట్ చేసినప్పటికీ దాదాపుగా రాష్ట్రవ్యాప్తంగా 50% పైన పెన్షన్ అందజేయబడి ఉన్నాయి. కొన్ని చోట్ల దాదాపు 90% అందరికీ పెన్షన్లు పంపిణీ జరిగింది. మిగిలిన కదలలేని వారికి అధికారులు స్వచ్ఛంధంగా ఇళ్లకు వెళ్లి ఇచ్చి పెన్షన్లు ఇచ్చి సేవ చేస్తామని చెప్పే పరిస్థితి ఉంది. మహిళా పోలీస్ లు అయితే ఏమీ వెల్ఫేర్ అధికారులు అయితే ఏమి వీఆర్వో అయితే ఏమి అందరూ స్వచ్ఛందంగా పెన్షన్ల విషయంలో చొరవ చేసుకొని పంపకాలు జరుగుతున్నాయి. వైసీపీ శవ రాజకీయం చేస్తుంది కొన్ని కొన్ని చోట్ల సర్వర్లు పనిచేయక గంటల తరబడి లైన్లో నిలబడవాల్సి వస్తుంది. వారందరికీ కూడా కొన్ని రోజులు పెరిగేటట్టు చూడాలి. ఏడు గంటల నుంచి అందుబాటులో ఉంటున్న సచివాలయాలలో పెన్షన్ దారులు స్వచ్ఛందంగా వచ్చి తీసుకుంటున్నారు

సచివాలయానికి పెన్షన్ తీసుకొడానికి వస్తున్న ప్రజలకు కనీస వసతులైన తాగునీరు టెంట్లు విషయంలో కూడా ప్రభుత్వం వైఫల్యం అయిందని చెప్పాలి కావాలని మంచాలపై వృద్ధులను తీసుకువచ్చి నాటకాలు ఆడుతున్న వైసిపికి కచ్చితంగా సమాధానం చెప్పాలి వైసీపీ పథకాలు అందవు అని చెప్తున్న వైసీపీ ప్రభుత్వానికి ఇది చెంపపెట్టు రానున్న ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఆపరని పదేపదే మా నాయకులు చెబుతూనే ఉన్నారు. సచివాలయం సిబ్బంది చేసిన తప్పు పనులకు ఎవరు బాధ్యులు ఆ వ్యవస్థకు ఎవరు బాధ్యులు అని అడిగిన పవన్ కళ్యాణ్ ని ఇబ్బంది పెట్టారే కానీ వారు వారికి ప్రజల మీద వారి సంక్షేమం మీద అసలు ధ్యాసే లేదు ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,పట్టణ కార్యదర్శి హేమచంద్ర యాదవ్, ప్రసన్న,వీర మహిళా నాయకులు నిర్మల,ఆరో డివిజన్ నాయకుడు కే వి ఆర్,51వ డివిజన్ నాయకులు వరా,మౌనిష్, బన్నీ పాల్గొన్నారు

### సీఎం జగన్ సమక్షంలో మాజీ ఎమ్మెల్యే వైసీపీలో చేరిక.



**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి గురువారం శ్రీకాళహస్తి వద్ద సిద్ధం పర్యటన సభలో తన అనుచరులతో కలిసి వైసిపి చేరారు. అనంతరం సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అభిమానులు ఉన్నారు.

# కావ్య సమక్షంలో టిడిపిలో చేరిన విష్ణు అభిమానులు.

### కావలి అభివృద్ధి "కావ్య" తో సాధ్యం:యువత

**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గం లో రాజకీయ పరిణామాలు రోజురోజుకీ మార్పులు చేర్పులు చేసుకుంటున్నయి. ఏది ఏమైనప్పటికీ కావలి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీలో ఉత్సాహం రోజురోజుకీ పెరుగుతుందని చెప్పుకోవచ్చు. కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగాకావ్య ప్రకటించినప్పటి నుంచి ఎంతోమంది వైసీపీలో నుండి టిడిపిలోకి బిజెపిలోని టిడిపిలో చేరడం కావ్య కృష్ణారెడ్డి అభ్యర్థి విషయంలో కావలి నియోజకవర్గం ప్రజలు మార్పు కోరుకొని ఆయన అభ్యర్థత్వాన్ని బలపరుస్తుండడం విశేషం. అదే బాటలో విష్ణువర్ధన్ రెడ్డి కి అవసరం అయితే ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఆయన కోసం పోరాడే వ్యక్తులు గురువారం టిడిపిలో చేరడం కొత్త మార్పును సంతరించుకుందని చెప్పవచ్చు. ఎందుకంటే కావలి నియోజకవర్గం లో అధికారం ఉన్న లేకపోయినా పని చేసిన, చేయకపోయినా కష్టమైనా, నష్టమైన ఆయనవెంటే నడిచి ఆయనే సమస్తమని నమ్ముకున్న వారు గురువారం కావ్య కృష్ణారెడ్డి అభ్యర్థత్వాన్ని బలపరచడం, కావలి నియోజకవర్గం లోని ఒక చర్చినియాంశంగా మారిందని చెప్పవచ్చు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం లో



మొట్టమొదటిసారి తెలుగుదేశం పార్టీ గెలుపు రేసులో ఉన్నట్లు విశ్లేషకులు అనుకుంటున్నట్లు సమాచారం. కావలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి గెలుపుతో అభివృద్ధి సాధ్యం అంటున్న యువత కావలి నియోజక వర్గ ప్రజలు. తెలుగుదేశం పార్టీలోచేరిన విష్ణు వర్గీయులను కావలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డివారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

# చలంచర్ల గ్రామస్తులు 30 కుటుంబాలు వైసీపీలో చేరిక.

**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గ చలంచర్ల పంచాయతీ ఎస్సీ కాలనీకి చెందిన సుమారు 30 కుటుంబాలు గురువారం స్వచ్ఛందంగా శాసనసభలు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసం కి వచ్చారు అనంతరం ఎమ్మెల్యే రామిరెడ్డి సతీమణి వారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎస్సీ కాలనీకి చెందిన ఈ 30 కుటుంబాలు వారి సమస్యలను, వారి బాధలను చెప్పుకున్నారు. వారి సమస్యలను విన్న తరువాత సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మాల మహానాడు అధ్యక్షులు దాసరి శివాజీ ఆధ్వర్యంలో ఈ కుటుంబాలు వైఎస్ఆర్సిపి లో చేరడానికి ముందుకు రాగా ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి అభినందనలు తెలిపారు



# పార్టీ కార్యాలయం ప్రారంభం

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** కోవూరు నియోజకవర్గ లో తెలుగుదేశం పార్టీ ప్రధమంగా బుచ్చిరెడ్డిపాలెం లో ఎన్నికల కార్యాలయమును గురువారం నాడు ప్రారంభించింది. బుచ్చిరెడ్డిపాలెం లోని లోటస్ గ్రాండ్ దగ్గర పార్టీ కార్యాలయంగా ఏర్పాటు చేసుకుని కోవూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటి పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. మండలం మొత్తానికి ఈ కార్యాలయం పనిచేస్తుందని నేతలు అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యకర్తలు తమ ఇబ్బందులు సమస్యలు నేతల దృష్టికి తీసుకొని వెళ్లి తెలియజేసుకుని పరిష్కారం పొందాలన్నారు. మండలంలో గ్రామస్థాయిలో ఏర్పాటు చేసే కార్యాలయాలు సైతం ఈ కార్యాలయంతో అనుసంధానంగా ఉంటాయని తెలిపారు. మండలంలో ప్రచార కార్యక్రమాలు ఊపు అందుకున్నందుకు ఉపయోగపడుతుందని తెలిపారు.



కార్యాలయం ప్రారంభం సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పూజారులతో కార్యాలయం ఘనంగా పూజలు జరిపించుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి, పుట్ట లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు, సుర శ్రీనివాసరెడ్డి, నెల్లూరు ప్రభాకర్ రెడ్డి, శివరామకృష్ణారెడ్డి, ఎం.వి శేషయ్య బత్తల జూ న్నంట కళ్యాణ్, పుట్ట లక్ష్మీకాంతమ్మ, తాళ్ల వైష్ణవి, పుట్ట ధనలక్ష్మి, పర్వీన్, మహేంద్ర, రమేష్ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి- నల్లపురెడ్డి గీత



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే వైఎస్ఆర్సిపి అభ్యర్థులను గెలిపిస్తాయని కోవూరు నియోజకవర్గ అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సతీమణి నల్లపురెడ్డి గీత తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెం లోని 18వ వార్డులో తన భర్త నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి గెలిపించాలని తన కోడలు నల్లపురెడ్డి పూజ తో కలిసి గురువారం ఇంటింటా ప్రచారం చేశారు. కోవూరు నియోజకవర్గంలో తన భర్త చేసిన అభివృద్ధిని ఇంటింటా వివరిస్తూ ఓట్లు అడిగారు. వచ్చే ఎన్నికల్లో కోవు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని, నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్సిపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. వీరి ప్రచారంలో మహిళలు ఎక్కువ మంది పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. ఈ ప్రచారంలో చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి, మోర్ల జయంతి, అనంతమ్మ, షేక్ షకీల బేగం, యానాద్ రెడ్డి, మల్లారెడ్డి, మోర్ల మురళి, మోర్ల భరత్, మేనకూరు సీతారాం రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

### తహసిల్దార్ కార్యాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్పేట లోని తహసిల్దార్ కార్యాలయం వద్ద చలివేంద్రాన్ని గురువారం ఏర్పాటు చేశారు ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో తహసిల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు రెవెన్యూ కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బంది పడకుండా ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వర్లు వీఆర్వోలు మీరావాలి సాయి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

### తెలుగుదేశం అభ్యర్థులను ఆదరించాలి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గ, మున్సిపల్ అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం అభ్యర్తులకు ఓట్లేసి విజయం చేకూర్చాలని, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓట్లేయాలని, వారికి ఘన విజయం చేకూర్చాలని ఆత్మకూరు పట్టణంలోని తెలుగుదేశం బిసి నాయకుడు దాసరి మధుసూధన్‌రావు ప్రజలను కోరారు. స్థానిక 4వవార్డు పరిధిలోని తెలుగుదేశం బిఎల్‌ఏలు కాపా వెంకటసుబ్బయ్య, మునగల వెంకటరమణల ఆధ్వర్యంలో మధుసూధనరావు తదితరులు "బాబుష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్‌సిక్స్ అంశాల కరపత్రాలను ఇంటింటికి అందజేసి వాటిని గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో విధ్వంసకర, దుష్ట పాలన పోవాలంటే చంద్రబాబునాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనేనని, ఆయన ఆధ్వర్యంలో రాష్ట్రం బాగుపడుతుందని, గత వైభవం సంతరించుకుంటుందని, అన్నివర్గాలకు ప్రయోజనం కలుగుతుందని, అందుబాటులోని అమరావతి రాజధానిగా ఉంటుందని, రద్దయిన సంక్షేమపథకాలు పునరుద్ధరించబడతాయని వారు పేర్కొన్నారు. అందరూ పరిస్థితిని ఆలోచించుకోవాలని, నెల్లూరు టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిలకు ఓట్లేసి అఖంఢవిజయం చేకూర్చాలని, ఆత్మకూరు మరింతగా అభివృద్ధి చెందే అవకాశం ఇవ్వాలని, ఆనం విజయం సాధించాక నియోజకవర్గంలో అనూహ్య అభివృద్ధి సాధిస్తారని, చిరకాలప్రజల కోరికలైన నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం, సమగ్రసోమశిల, పరిశ్రమల స్థాపన,నానం సంజీవరెడ్డి సోమశిల హైలెవల్‌కెనాల్ నిర్మాణం,రోడ్లు నిర్మాణాం, అసంపూర్తిభవనాలు పూర్తిచేయడం జరుగుతుందని మధుసూధనరావు ప్రజలకు వివరించారు. అన్నివర్గాల ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, నిరుద్యోగయువత,, ప్రధానంగా మహిళలు తదితరులంతా ఆనం రామనారాయణరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలకు సైకిల్‌గుర్తుపై ఓట్లు వేసి ఘనవిజయం చేకూర్చాలని మధుసూధనరావు కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు దాసరి బాలకృష్ణ, బాషా, ఇమ్మడిశెట్టి రమేష్ పాల్గొన్నారు.

### వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం వెన్నవాడలో గురువారం చల్లగొండ్ల వెంకటేశ్వర్లునాయుడూహజరత్తమ్మల కుమారుడు ప్రవీణ్‌కుమార్ వివాహమహోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి హాజరయ్యారు. వధూవరులు ప్రవీణ్‌కుమార్‌మునిబిందులను విక్రమ్‌రెడ్డి ఆశీర్వదించారు. వారి తల్లిదండ్రులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అదే గ్రామంలోవైసిపి నాయకుడు రేవూరు విజయనారశింహారెడ్డి గృహప్రవేశ వేడుకల్లో కూడా విక్రమ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# "ఆనం", వేమిరెడ్డిలకు సన్మానాలపరంపర





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** బిజెపి,తెలుగుదేశం ఆత్మీయసమావేశంలో పాల్గొన్న ఉమ్మడి కూటమి తరుపున పోటీచేయనున్న టిడిపి ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డిలను బిజెపి నాయకులు, కార్యకర్తలు, టిడిపి నాయకులు ఘనంగా సన్మానాలుచేసి ఘన స్వాగతం పలికారు. గురువారం ఆత్మకూరులోని రవితేజకళ్యాణమండపంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల కార్యాలయంలో ఈ ఆత్మీయసమావేశం నిర్వహించారు. నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో బిజెపి,తెలుగుదేశం కుచెందిన జాతీయ,రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఈసందర్భంగా వేమిరెడ్డి, ఆనంలను వారంతా శాలువాలు, పూలమాలలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. దాదాపు ఒకగంటపాటు ఏమాత్రం విరామం లేకుండా వారంతా నేతలిరువురిని సన్మానించారు.

# ఘనంగా .శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం





### -మహాకుంభాభిషేకమహోత్సవం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని కొలగానిధర్మసత్రం ఏరియాలోని శ్రీశ్రీశ్రీ పద్మావతిగోదాసమేతవెంకటేశ్వరస్వామి దేవస్థానం నిర్మించి 12సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈదపా వార్షికోత్సవాన్ని శ్రీ వెంకటేశ్వరస్వామివార్ల అష్టబంధనమహిసంప్రోక్షణ(కుంభాభిషేకం)మహోత్సవంగా అత్యంత వైభవోపేతంగా నిర్వహిం3రోజులుగా నిర్వహించగా నాలుగవరోజైన గురువారం స్వామి,అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని అత్యంత కోలాహలంగా వేదపండితుల వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకధర్మకర్త ,మాజీ ఎమ్మెల్సీ, మాజీ జెడ్పిచైర్మెన్ బొమ్మిరెడ్డిరాఘవేంద్రరెడ్డి-కవితమ్మ దంపతుల ఆధ్వర్యంలో అర్చకులు గోపాల్‌స్వామి, గౌతమ్‌స్వామిలు, తిరుమల నుండి విచ్చేసిన వేదపండితులు ప్రత్యేకపూజలు, హెూమాలు, కుంభాభిషేకం కార్యక్రమాలను నిర్వహించారు. సోమవారం సాయంత్రం 6గంటలకు భగవత్‌ప్రార్థన, విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, అజస్రదీపారాధన, మృత్సంగ్రహణం, మేధినీపూజ, అంకురార్పణము, హారతి , తీర్థప్రసాదవినియోగం కార్యక్రమాలు నిర్వహించారు. ఏప్రెల్2,3తేదీల్లో ప్రత్యేక పూజలు,కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం 11గంటలకు స్వామి,అమ్మవార్ల కళ్యాణోత్సవం, కుంభాభిషేకమహోత్సవం నిర్వహించారు. స్థానిక బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి, బొమ్మిరెడ్డి గహన్‌రెడ్డిలు సతీసమేతంగా హాజరుకాగా కుటుంబసభ్యులందరూ హాజరయ్యారు. ముఖ్యఅతిధిగా స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి హాజరై కళ్యాణోత్సవాన్ని తిలకించారు. సాయంత్రం కళా బృందాల వాయిద్యాలతో సాంప్రదాయవస్త్రధారణలతో మహిళల కోలాటాలతో బాణాసంచా శబ్దాలతో కోలాహలంగా స్వామివారి గ్రామోత్సవం(శేషవాహనసేవ) రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి, వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. అందరికీ తీర్థప్రసాదాలు అందించడంతోపాటు మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం కూడా బొమ్మిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

# జిల్లాలో పోలింగ్ నిర్వహణకు 14,945 మంది



### .. జిల్లా కలెక్టర్ హరి నారాయణన్

**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు జిల్లాలో పోలింగ్ నిర్వహణకు 14, 945 పోలింగ్ సిబ్బందిని కేటాయించామని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని శంకరన్ హాల్ లో ఎన్నికల పోలింగ్ అధికారులను కేటాయించడానికి మొదటి విడత ర్యాండమైజెషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడాని కి 2, 470 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ నిర్వహించడానికి 14 వేల 945 మంది సిబ్బందిని కేటాయించగా వీరిలో 2,900 మంది పోలింగ్ అధికారులు, 2,914 మంది అసిస్టెంట్ పోలింగ్ అధికారులు, 9,131 మంది ఇతర పోలింగ్ అధికారులను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించా మన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, ముఖ్య ప్రణాళిక అధికారి ఎస్. రాజు, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు జిల్లా ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### నార్త్ మోపూరులో పసుపులేటి కి జననీరాజనం.

### పసుపులేటి రోడ్ షోకు తరలివచ్చిన ప్రజలు...

### కావలిలో మన సత్తా చూపిద్దామన్న పసుపులేటి...

### అల్లూరు మండలం మొత్తం పసుపులేటి వెంటే ఉంటుందన్న స్థానికులు.



**అల్లూరు మేజర్ న్యూస్:-**కావలి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ కు అల్లూరు మండలం నార్త్ మోపూరులో ప్రజలు జననీరాజనం పలికారు. గ్రామంలో రోడ్ షో నిర్వహించేందుకు వచ్చిన పసుపులేటి సుధాకర్ వెంట నడిచేందుకు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. జై పసుపులేటి అంటూ నినాదాలు చేశారు. తమ గ్రామంలో పసుపులేటి చేసిన అభివృద్ధిని ఆయనకే గుర్తు చేశారు స్థానికులు. ఖచ్చితంగా మీ వెంటే మేమంతా ఉన్నామని, అల్లూరు మండలం మొత్తం పసుపులేటి సుధాకర్ వెంటే నడుస్తుందని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో పసుపులేటి సుధాకర్ ను గెలిపించుకు తీరుతామని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ సొంత నిధులతో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి తీరుతానని స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు. పదేళ్లుగా ఆయా ప్రాంతాల్లో చేస్తున్న అభివృద్ధి, సేవా కార్యక్రమాలను గుర్తించుకుని కావలి అభివృద్ధికి అందరం కలిసి ముందడుగు వేద్దామని పిలుపునిచ్చారు సుధాకర్. ఈ సందర్భంగా పలువురు స్థానికులు పిఎస్సార్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అల్లూరు మండలానికి చెందిన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాలేని వృద్ధులకు ఇంటికెళ్లి పెన్షన్ పంపిణీ చేసిన మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్.




**కావలి మేజర్ న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు అందిస్తున్న పెన్షన్ ఎన్నికల నియామౌళి సందర్భంగా సచివాలయం సిబ్బంది విధులకు దూరంగా ఉన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ పట్టణ పరిధిలో మున్సిపల్ సిబ్బంది ప్రభుత్వ ఆదేశాల మేరకు పంపిణీ చేశారు. అయితే రాలేని వారికి వృద్ధులకు, వికలాంగులకు, వారికి గృహాలకు వెళ్లి మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ సిబ్బందికి అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఈరోజు గురువారం మున్సిపల్ కమిషనర్ కార్యానికి వచ్చిన కొంతమందికి పెన్షన్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ టీపిఓ బాబురావు, సిబ్బంది ఉన్నారు.

# సిద్ధం సభ గోడ పత్రికను ఆవిష్కరించిన వైసీపీ నేతలు.

### సిద్ధం సభకు సర్వం సిద్ధం.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో సీఎం జగన్మోహన్ రెడ్డి ఆరో తేదీన సిద్ధం సభ నెల్లూరు జిల్లాలోకి ప్రవేశించనున్నట్లు నెల్లూరు వైఎస్ఆర్సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి గురువారం తెలిపారు. వైసిపి జిల్లా అధ్యక్షులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తో కలిసి పార్టీ కార్యాలయంలో గోడపత్రికను ఆవిష్కరించారు. నేతలు మాట్లాడుతూ, శుక్రవారం కావలిలో జరిగే సిద్ధం సభకు లక్ష పైగా ప్రజలు రానున్నారని వారు తెలిపారు. తేదీన ఉదయం 9:30 నిమిషాలకు బస్సు యాత్ర బస్సు యాత్ర ప్రారంభమవుతుందని వారు తెలిపారు. సాధారణంగా జరిగే సభలకు ఈ సభ భిన్నంగా ఉంటుందని జిల్లాలో ఏడు నియోజకవర్గాలతో పాటు దగ్గరనున్న సర్వేపల్లి నియోజకవర్గం కలిపి ఒక్కో నియోజకవర్గానికి 10 మందిని సీఎంలతో కల్పిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రిని కలవాలనుకునేవారు కలిపే కార్యక్రమాలు ఉంటాయని, సిద్ధం సభ కావలి సమీపంలోనే వెంగయ్య గారి పాలెం దగ్గర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రికి సిద్ధం మహాసభలకు ప్రజలు తరలి వస్తున్నారని తెలిపారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలకు సెంటర్లో ఉన్న కావలిలో సభను 5 గంటలకు ప్రారంభమై ఆరు గంటలకు ముగుస్తుందని తెలిపారు. అనంతరం కందుకూరుకువెళ్లనున్నారు . రానున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఏకపక్షం అని అన్నారు. టిడిపికి సీట్లు నాహం మాత్రమేనని మెజార్టీ సీట్లు వైఎస్ఆర్సిపి కైవసం చేసుకోవడం ఖాయమని నాయకులు తెలిపారు. కావలిలో జరిగే సిద్ధం సభకు అందరూ తరలిరావాలని సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మెల్యేలు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, నలపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి, విజయనగరం జడ్పీ చైర్మన్ రంగారెడ్డి రూరల్ నియోజకవర్గ పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా ప్రచారంలో సునంద విజయసాయి రెడ్డి



**నెల్లూరు, (మేజర్ న్యూస్)**నెల్లూరు నగరంలోని 43 వ వార్డు, జెండా వీధిలో నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి సతీమణి సునంద విజయసాయి రెడ్డి పార్టీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్ సతీమణి హాసీనతో కలిసి గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి, ప్రతి షాప్ కి వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత 5 సంవత్సరాల కాలంలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి వివరించారు. కరపత్రాలు అందజేస్తే ఎంపీగా విజయసాయి రెడ్డిని, ఎమ్మెల్యే గా ఖలీల్ అహ్మద్ ని గెలిపించాలని కోరారు. వైఎస్సార్సీపీని గెలిపించడం ద్వారా నెల్లూరు అభివృద్ధికి బాటలు వేసినట్లవుతుందని అన్నారు. నెల్లూరు గ్రీన్ సిటీగా, సుందరమైన నగరంగా అభివృద్ధి చేస్తానని ఇచ్చిన హామీ విజయసాయి రెడ్డి తప్పక నెరవేరుస్తారని అన్నారు. మరింత మెరుగైన సంక్షేమం, అభివృద్ధి కోసం జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. ప్రజలు తమ ఓటుతో ఆశీర్వదించి వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలిపించాలని కోరారు. అడుగుపెట్టిన ప్రతి ఇంటి నుంచి మంచి స్పందన లభించింది. సంక్షేమ పాలన అందించిన వైఎస్సార్సీపీ కే తమ మద్దతు అని స్పష్టం చేశారు. ప్రచారంలో పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మొయిల్ల గౌరి, మహిళలు పాల్గొన్నారు.

# సన్నారెడ్డి విజిల్ రెడ్డికి టిడిపి తీర్థం.

### మాజీ మంత్రి సోమిరెడ్డి సమక్షంలో చేరిక.



**ముత్తుకూరు ఏప్రిల్ 4 (మేజర్ న్యూస్)** నేలటూరు గ్రామపంచాయతీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రీదేవి భూదేవి సమేత వరదరాజుల స్వామి ఆలయ మాజీ చైర్మన్ సన్నారెడ్డి విజల్ రెడ్డి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో అధికార పార్టీకి ఆయన గురువారం గుడ్ బై చెప్పారు. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నేలటూరులోని సన్నారెడ్డి మిజిల్ రెడ్డి నివాసానికి విచ్చేసి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కండువాను సన్నారెడ్డికి కప్పి పార్టీలో ఆహ్వానించారు. అదేవిధంగా సన్నారెడ్డి శ్యామ్ రెడ్డి, సన్నారెడ్డి సాయిరెడ్డి, వేమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, నేలటూరు రవి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ వారందరికీ మాజీమంత్రి సోమిరెడ్డి ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు భారీ సంఖ్యలో టిడిపిలో చేరుతున్నారని ఆయన అన్నారు. 50,000 వేల మెజార్టీతో టిడిపి విజయం సాధిస్తుందని మాజీ మంత్రి సోమిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర, అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ఉదయగిరి టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ ని ఆశీర్వదించండి...

### తనయుడు గెలుపు కోసం తల్లి తండ్రులు ప్రచారం..



**జలదంకి, మేజర్ న్యూస్ :-**ఉదయగిరి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపు కోసం తల్లిదండ్రులు వెంకట సుబ్బానాయుడు, ప్రమీలమ్మ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. గురువారం జలదంకి మండలంలోని కమ్మవారి పాలెం గ్రామం లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ముందుగా టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ తల్లిదండ్రులు కాకర్ల వెంకట సుబ్బానాయుడు ప్రమీలమ్మ, అత్తమామలు కడియాల వెంకటేశ్వర్లు పద్మావతి దంపతుల మండల టిడిపి నేతలతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహిళా నేత వంటేరు పద్మావతి, మహిళలతో కలిసి ఉదయగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకర్ల సురేష్, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి, వంటేరు జయచంద్ర రెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, మందపల్లి మాల్యాద్రి యాదవ్, కంచర్ల వినోద్ నాయుడు, అప్పలనాయుడు, గంట అశోక్, జనసేన నేత నిమ్మలపల్లి రామచైతన్య, బిజెపి నేత వంటేరు రాకేష్ రెడ్డి, గద్దె బ్రహ్మయ్య యాదవ్, దివి లోకేష్ నాయుడు, స్వర్ణ కొండప నాయుడు, వేలమూరి మహేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, వేల్పుల వేణుగోపాల్ తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వైసీపీ కు చెందిన 30కుటుంబాలు టీడీపీ లో చేరిక



**కలువాయి మేజర్ న్యూస్** మండలములోని తోపుగుంట గ్రామంలో నాపా నావూరయ్య, మాధ నాయుడు ఆధ్వర్యంలో మరియు వారి అనుచరులు 30 కుటుంబాలను వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీ లో చేరారు. నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో కండువాలు వేశారు. పార్టీ కోసం కష్టపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గోనుగుంట్ల వెంకటేశ్వర్ నాయుడు, క్లస్టర్ ఇన్చార్జులు, గడ్డం కిషోర్ రెడ్డి, జగదల్ నాయుడు, మండల కార్యదర్శి సోమయ్య యాదవ్, మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

### అనుమానాస్పద స్థితిలో హిజ్రా మృతి

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:**-అనుమానాస్పద స్థితిలో ఓ హిజ్రా మృతి చెందిన సంఘటన గురువారం రేపాల సమీపంలోని ముంబై రోడ్డులో చోటు చేసుకుంది. సర్కిల్ ఇన్స్పెక్టర్ కథనం మేరకు గుర్తుతెలియని ఓ హిజ్రా చెట్లు నాటేందుకు తవ్విన గుంతలో పడి ఉన్న సమాచారం మేరకు మృతదేహాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని పరిశీలించిన తరువాత హిజ్రాగా గుర్తించామన్నారు. ఎవరైనా చంపి పడి వేశారా లేక మద్యం మత్తులో పడి మృతి చెందాడా అనే విషయాలపై దర్యాప్తు ప్రారంభించామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించనున్నట్టు తెలిపారు.

### నాయుడుపేటలో జరిగిన సిద్ధం మహాసభకు బయలుదేరి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు

**రాపూరు మేజర్ న్యూస్** నాయుడుపేటలో జరిగిన సీఎం సిద్ధం మహాసభకు రాపూరు మండలంలోని, రాపూరు పట్టణం నుండి, గోనుపల్లి, రామిరెడ్డిపల్లి, పలు గ్రామాల నుండి వైఎస్ఆర్సిపి నాయకులు పంపించిన ఆర్టీసీ బస్సులలో గోనుపల్లి నుండి నెల్లూరు రవీంద్ర రెడ్డి, శివారెడ్డి, రాపూరు పట్టణంలో డివి రమణయ్య వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు అది సంఖ్యలో బయలుదేరారు మరల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్ష తోని మేము బయలుదేరుతున్నామని పలువురు వక్తలు తెలిపారు

### రే బాలలో ఎన్నికల ప్రచారం

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** బుచ్చిరెడ్డిపాళెం మండలం రేబాల గ్రామంలో లో బాబు షూరిటి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా టీడీపీ-జనసేన-బీజేపీ కోవూరు నియోజకవర్గ అభ్యర్థి శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి కి మద్దత్తు గావవ్వేరు బ్యాంకు మాజీ చైర్మన్ శ్రీ యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి , బుచ్చి కో -ఆపరేటివ్ మాజీ చైర్మన్ శ్రీ ఏటూరి శివరామకృష్ణా రెడ్డి ,బుచ్చి మండల ఎంపీపీ శ్రీ మన్నేపల్లి శ్రీనివాసులు పాల్గొని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని, %మీూా% అభ్యర్థి గా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారిని సైకిల్ గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించాలని ఇంటింటికి ప్రచారం చేస్తూ ఓట్లు వెయ్యాలని రేబాల పంచాయితీ లోని తూర్పు హరిజనవాడ, అరుంధతి వాడ, మిక్సడ్ కాలనీ,ఇంద్రమ్మ కాలనీ, పడమటి హరిజనవాడ ఉమ్మడి తోపు, ఇసుక తోట, రేబాల పాతూరు లలో అభిమానుల మధ్యన ఇంటింటికి సైకిల్ గుర్తు కు వెయ్యాలని అభ్యర్థిస్తూ ప్రచారం చేసినారు. ఈ ప్రచారంలో ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి, శివరామకృష్ణారెడ్డి, టెంకాయల సుధాకర్, ఫయాజ్, టి వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్లు ఆపేసింది టీడీపీ కాదు...వైసీపీనే

**- ప్రభుత్వ ఖజానాలో డబ్బులు లేక టీడీపీపైన నిందలు**

**- వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే**

**- ప్రతీ నెలా 1వతేదే ఇంటికే పెన్షన్**

**- చంద్రబాబు, నారాయణ మాట ఇస్తే తప్పరు**

**- నెల్లూరు నెం. 1 స్మార్ట్ ని చేసుకోవాలంటే...మళ్లీ నారాయణే రావాలి**

**- మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె షరణి**

**- 10వ డివిజన్‌లో షరణి విస్తృతంగా ఎన్నికల ప్రచారం**

**- ఎంపీగా వేమిరెడ్డిని, ఎమ్మెల్యేగా నారాయణని గెలిపించాలని అభ్యర్థన**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)** పెన్షన్లను ఆపేసింది తెలుగుదేశం ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కాదని...సీఎం జగన్మోహన్ రెడ్డి, వైసీపీ ప్రభుత్వమేనని... మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె షరణి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా...ఆమె నెల్లూరు నగరం నియోజకవర్గంలోని పదో డివిజన్ పిండి మిల్ సెంటర్, ఉస్మాన్ సాహెబ్ మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా షరణికి డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. డివిజన్‌లోని ఇంటింటికెళ్లి... నెల్లూరు నగరంలో నారాయణ చేసిన అభివృద్ధిని వివరించారు. అలాగే...పెన్షన్లు ఆపేసింది...టీడీపీ కాదని...వైసీపీయేనని వారికి తెలియజేశారు. అనంతరం షరణి మీడియాతో మాట్లాడారు. ఈ డివిజన్‌లోని ప్రజలందరూ డ్రైనేజీ సమస్యతో అల్లాడిపోతున్నారన్నారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో మాజీ మంత్రి నారాయణ నగరంలో ఎండ్ టూ ఎండ్ రోడ్లు వేసి ఎంతో అద్భుతంగా తీర్చి దిద్దారన్నారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని...సైడు కాలువల్లో చెత్త చెదారాలు పేరుకుపోయి అధ్వానంగా తయారైందన్నారు. 2019 నుంచి 2024 వరకు నెల్లూరు నగరాన్ని ఈ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని విమర్శించారు. ప్రధానంగా పెన్షన్లు ఆపేసిందని టీడీపీ ప్రభుత్వం అని వైసీపీ నాయకులు నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. కేవలం వైసీపీ ఖజానాలో డబ్బులు లేకపోవడం వల్లే ఫించను ఇవ్వలేకపోయిందని...దానిని టీడీపీపై బురదజల్లడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే...ప్రతీ నెలా 1వతేదే వంద శాతం ఫించన్లు పంపిణీ చేస్తామని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. నెల్లూరు నగరాన్ని నారాయణ ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఆయన అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలలోనే 43వేల టిడ్కో గృహాలు మంజూరు చేసి...నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత మా నాన్నకే దక్కుతుందన్నారు. అదే విధంగా దోమలు లేని నెల్లూరు నగరంగా తీర్చిదిద్దేందుకు ఆయన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ ను తీసుకువచ్చారన్నారు. దాదాపు 90 శాతం రెండు ప్రాజెక్టులు పూర్తయ్యాయన్నారు. కానీ ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని పూర్తి చేయకుండా పక్కన పెట్టేశాయని ఆరోపించారు. అదే విధంగా...అన్న క్యాంటీన్లు, ఏసీ బస్ షెల్టర్లు, పార్కులు ఇలా ఎన్నో అభివృద్ధి పనులను చేశారని...వాటన్నింటిని తీసేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ మన నెల్లూరు నగరం నెం.1 స్మార్ట్ గా మారాలంటే... మీరందరూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటేసి... ఎమ్మెల్యేగా మా నాన్న నారాయణని, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని షరణి అభ్యర్థించారు.

# వాలంటీర్ల వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదు

**- రాజకీయ లబ్ధి కోసమే జగన్ నాటకాలాడుతున్నారు**

**- వైసీపీ కుతంత్రాలతో అవస్థలు పడుతున్న లబ్ధిదారులు, వాలంటీర్లు**

**- టీడీపీ ప్రభుత్వం రాగానే రూ.4000 పెన్షన్ ఇస్తాం**

**- టీడీపీ జిల్లా అధికారప్రతినిధి కువ్వారపు బాలాజీ**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**వాలంటీర్ల వ్యవస్థకు తెలుగుదేశంపార్టీ వ్యతిరేకం కాదని టీడీపీ జిల్లా అధికారప్రతినిధి కువ్వారపు బాలాజీ స్పష్టం చేశారు. గురువారం నెల్లూరులోని 9వ డివిజన్ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్లను జగన్ బానిసల్లాగా వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాసేవ చేసే వాలంటీర్లను పనితీరును అభినందిస్తున్నామని, అయితే రాజకీయాలు చేసే వాలంటీర్ల పనితీరు సరికాదన్నారని హితవుపలికారు. వాలంటీర్లను రెచ్చగొట్టి వైసీపీ రాజకీయంగా లబ్ధిపొందాలని చూస్తుందని ఎద్దేవాచేశారు. ఎన్నికల నేపథ్యంలో వాలంటీర్ల వ్యవస్థను ఎన్నికల కమీషన్ పక్కన పెట్టిందని, అందుకు ప్రత్యమ్నాయంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్న 1.26 లక్షల మంది సిబ్బంది పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. ఇంటింటికి వెళ్లి పింఛన్లు ఇచ్చినా రోజుల్లో ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. అయితే రాజకీయంగా లబ్ధి పొందాలని వైసీపీ నాయకులు రాజకీయనాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. అసలు పింఛన్ ప్రక్రియను ప్రారంభించింది టీడీపీ వ్యవస్థాపకులు ఎన్‌టీ రామారావు అని గుర్తుచేశారు. అలనాడు 35 రూపాయలతో పింఛన్‌ను ప్రారంభించగా కాలక్రమేణ 200 రూపాయలు ఉన్న పింఛన్‌ను 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏకంగా వెయ్యి రూపాయలు పెంచిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనన్నారు. అనంతరం ఒకేసారి ఏకమొత్తం రెండు వేల రూపాయలు పెంచి అవ్వతాతలను, వితంతువులను, దివ్యాంగులను ఆదుకున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. తదనంతరం మాయమాటలు చెప్పి అధికారం చేపట్టిన జగన్ 250 రూపాయలు వంతున పెంచుతూ లబ్ధిదారులకు తీరని నష్టం చేకూర్చారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు కొత్తగా రాజకీయ లబ్ధి కోసం వాలంటీర్ల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న నాటకమంతా జగన్ ఆడిస్తున్న కుటిల రాజకీయమని మండిపడ్డారు. త్వరలో రానున్న కూటమి ప్రభుత్వంలో మెరుగైన రీతిలో వాలంటీర్ల సేవలను వినియోగించు కుంటామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే లబ్ధిదారులకు ఒకేసారి 4000 రూపాయల పెన్షన్ అందజేస్తామని హామీ ఇచ్చారు.

## మూడు సంవత్సరాలు పదవి కాలం పూర్తి పై సంబరాలు.

**ముత్తుకూరు ఏప్రిల్ 4( మేజర్ న్యూస్)** నేలటూరు గ్రామపంచాయతీ మూడు సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు నిర్వహించామని గ్రామపంచాయతీ పాలకవర్గం గురువారం తెలిపింది. ఈ నేపథ్యంలో స్థానిక సర్పంచ్ భక్తాని కనకయ్య నేతృత్వంలో కనకదుర్గమ్మ ఆలయం వద్ద సంబరాలు చేశారు. సర్పంచ్ సమక్షంలో ఆయనతోపాటు వార్డు సభ్యులు కేక్ కట్ చేసి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం సర్పంచ్ కనకయ్య మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో గ్రామాన్ని అభివృద్ధి చేశామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణిగోవర్ధన్ రెడ్డి , మండల వైకాపాధ్యక్షులు విష్ణువర్ధన్ సహకారంతో గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చుకున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## 500 మంది ఇందుకూరుపేట వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు బిజెపి లో చేరిక

**నెల్లూరు (స్టోన్ హౌస్ పేట)** ఇందుకూరుపేట వైయస్సార్సీపి యువజన విభాగ నాయకులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి మరియు వారి సతీమణి కైలాసం లావణ్య ఇందుకూరుపేట మండల పరిషత్ ఉపాధ్యక్షులు గురువారం నెల్లూరు జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సుమారు 500 మంది కార్యకర్తలతో బిజేపి లోకి చేరడం జరిగింది. బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి వారిని సాదరంగా బిజెపి పార్టీ లోకి ఆహ్వానించి బిజెపి కండువా కప్పి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కైలాసం శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాలకు సంక్షేమం, సుపరిపాలన అందిస్తున్న భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై తాము పార్టీలో ఈరోజు చేరడం జరిగిందని వివరించారు ,ఈ కార్యక్రమంలో రాష్ట్ర సె ల్స్ ఇన్చార్జ్ పి సురేందర్ రెడ్డి ,కోవూరు నియోజవర్గం అసెంబ్లీ కన్వీనర్ ఇండ్ల రాఘవేంద్రరావు ,బిజెపి సీనియర్ నాయకులు దూవ్వురు రాధాకృష్ణారెడ్డి, బిజెపి నాయకులు మారు బోయిన శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి పరశురాం , అత్తిపాటి శరత్, వాకాటి ప్రసాద్, నెల్లూరు వెంకట శేషయ్య, దొంతలి మహేష్, సింహాచలం, సుబ్రహ్మణ్యం ,వెంకయ్య , యం.రాంబాబు ,పాకం లలితమ్మ,తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడమే లక్ష్యం

### - జిల్లా యస్.పి. గా బాధ్యతలు స్వీకరించిన కె ఆరీఫ్ హఫీజ్

**నెల్లూరు క్రైమ్ (మేజర్ న్యూస్)** ప్రశాంతత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని నూతన ఎస్పీ కె అరిఫ్ హఫీజ్ తెలిపారు.ఆరీఫ్ హఫీజ్ గురువారం రాత్రి నెల్లూరు జిల్లా ఎస్పీగా భాధ్యతలు స్వీకరించారు.



2015 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారిగా ఎంపికై, నర్సీపట్నం నందు ఏఎస్పీగగా, తూర్పుగోదావరి నందు ఓఎస్డి గా, గుంటూరు అర్బన్, రూరల్ యస్.పి. గా పనిచేశానన్నారు.సిబ్బంది సంక్షేమ విషయంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తాననని,పోలీసులకు నేర నియంత్రణకు ప్రజలు సహకారం ఎంతో అవసరమన్నారు. ప్రజా సమస్యల పరిష్కా రించుటకు పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నా రు.అనంతరం సబ్ డివిజన్ పోలీసు అధికారులు, యస్.బి., అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## చోరి వ్యక్తి అరెస్టు... రిమాండ్ కు తరలింపు

**అనంతసాగరం (మేజర్న్యూస్)** మండల కేంద్రమైన అనంతసాగరంలోని గుంత బజారుకు చెందిన అజిత్ భాష ఇంట్లో చోరీ జరిగింది. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కాజీలాల్, ఖదీర్ భాష అనే ఇద్దరినీ పోలీసులు అదుపులో తీసుకున్నారు. పోలీసుల విచారణలో కదిరి భాష ప్రముఖ దోషి అని తేలడంతో అతనిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచారు. కాజిలాల్ మైనర్ కావడంతో అతనిని కూడా సమగ్రంగా విచారించి నెల్లూరులోని జూనియర్ నేరస్తుల జైలుకు పంపనున్నారు. ఇదిలా ఉంటే రిమాండ్ కు తరలించిన దోషి తల్లి చోరీ విషయంలో తన కుమారుడిని ప్రధాన ముద్దాయిగా చేయడం పై ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదుదారుడు స్టేషన్లో కాజీలాల్ పేరును పేర్కొనగా అతనిని విడిచిపెట్టి తన కుమారుని ప్రధాన ముద్దాయిగా చేసి విచారణ పేర నాలుగు రోజులపాటు చిత్రహింసలకు గురిచేసారని ఆమె తీవ్రంగా ఆరోపిస్తోంది. విచారణలో భాగంగా ఉంచామని పోలీసులు చెప్పడం జరిగిందని ఆమె తెలిపారు. దోషి అని తేలినప్పుడు అతనిని కోర్టుకు హాజరు పరచాలని నాలుగు రోజులపాటు స్టేషన్లో ఉంచి కొట్టడం జరిగిందని ఆమె తెలిపారు. అతనిని విచారణకై స్టేషన్కు తీసుకువచ్చామని చిత్రహింసలు చేయలేదని అన్నారు. తన కుమారుడిని తమకు చూపించలేదు అనడం అవాస్తవమని పలుమార్లు ఆమె తన బంధువులతో వచ్చి ఖదీర్ భాషతో మాట్లాడి వెళ్లినట్లు ఆయన తెలిపారు. ఇటీవల మండలంలో పలుచోరీలు జరిగాయని దోషులకు శిక్ష పడుకుంటే మరింత విచ్చలవిడి తనం అవుతుందని అన్నారు. కాజిలాల్ పై కూడా విచారణ జరుగుతోందని అతను మైనర్ కావడంతో ఆ దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.

## నాన్నగారిని గెలిపిద్దాం రూ.1000 కోట్ల అభివృద్ధి సాధిద్దాం - ఆదాల హిమబిందు

### -21 డివిజన్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం

**నెల్లూరు (మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన ఏడాదికాలంలో రూ.150 కోట్లకు పైబడి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేసిన నాన్నగారు, నెల్లూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ సమిష్టిగా గెలిపించుకుంటే వచ్చే ఐదు సంవత్సరాల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గంను రూ.1000 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేయడం జరుగుతుందని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కుమార్తె ఆదాల హిమబిందు నెల్లూరు ప్రజలను కోరారు. ఈ మేరకు ఆమె గురువారం రూరల్ నియోజకవర్గంలోని 21వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో ఆ డివిజన్ కార్పొరేటర్ మొయిల్లా గౌరీ, మండల జెసిఎస్ కన్వీనర్ మొయిల్లా సురేష్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి గెలుపుకు మద్దత్తుగా నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆదాల హిమబిందు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అభివృద్ధికి చిరునామాగా మారిన నాన్నగారిని శరవేగంతో అభివృద్ధి చెందుతున్న నెల్లూరు రూరల్ ప్రాంతానికి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే ఈ ప్రాంతం అటు



పారిశ్రామికంగానూ, డెవలప్మెంట్ పరంగాను మరింత ఎక్కువ స్థాయిలో అభివృద్ధిలో అడుగులు ముందుకు వేసేందుకు అవకాశం ఉందని, ఆదిశగా నెల్లూరు రూరల్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి వచ్చే ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డిని, నెల్లూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయ సాయిరెడ్డిని ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ మహిళా అధ్యక్షురాలు కాకుటూరు లక్ష్మీ సునంద, నగర పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి, క్లస్టర్ -1 అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, పాశం వెంకటేష్, బి ప్రదీప్ కుమార్ రెడ్డి, సిహెచ్ మధు, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిషేధిత ప్లాస్టిక్ విక్రయాలపై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు

### భారీ జరిమానాలు, క్రిమినల్ చర్యలు తప్పవు

### ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ

**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్)** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల క్రయవిక్రయాలను పర్యవేక్షించేందుకు వ్యాపారులతో కూడిన ఒక నూతన మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు కార్పొరేషన్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ తెలియజేశారు. ప్లాస్టిక్ ఆధారిత ఉత్పత్తుల స్టాకిస్టులు, హెూల్ సేల్ డీలర్లు, రిటైల్ వ్యాపారులతో స్థానిక స్టోన్ హౌస్ పేటలోని తోటబడి సమీపంలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై అవగాహనా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయ వ్యాపారులలో 4గురు సభ్యులను ప్రత్యేకంగా ఎంపిక చేసి, నూతనంగా మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేశామని, కమిటీ ఆధ్వర్యంలో 120 మైక్రాన్స్ కన్నా తక్కువ పరిమాణం కలిగిన సింగిల్ యూజ్డ్ నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల రవాణాను, గోదాముల్లో నిల్వలను, క్రయ విక్రయాలను క్రమం తప్పకుండా తనిఖీలు



చేస్తారని తెలిపారు. నగరంలో ఎక్కడైనా నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల మీద ఫిర్యాదులు అందితే దానికి బాధ్యత వహిస్తూ మానిటరింగ్ కమిటీ తగిన చర్యలు తీసుకునేలా నిర్దేశకాలు జారీ చేసామని డాక్టర్ వివరించారు. మరో 15 రోజుల్లోగా నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులను స్వచ్ఛందంగా నిర్మూలించుకోవాలని, అనంతరం దాడులు నిర్వహించి భారీ జరిమానాలు, చట్ట పరమైన క్రిమినల్ చర్యలతో పాటు దుకాణాలను సీజ్ చేస్తామని డాక్టర్ హెచ్చరించారు.
ప్రజలంతా గుడ్డ చేతి సంచులు, జౌళి, నార ఉత్పత్తుల సంచుల వాడకాన్ని ఒక అలవాటుగా చేసుకోవాలని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలంతా భాగస్వాములు కావాలని డాక్టర్ వెంకట రమణ ఆకాంక్షించారు.

## నెల్లూరు రూరల్ లో మోగిన కోటంరెడ్డి ప్రచార భేరి

### .. నీలగిరి సంఘం నుంచి ప్రచారానికి శ్రీకారం

### .. అపూర్వ స్వాగతం పలికిన స్థానికులులి

**నెల్లూరు (మేజర్ న్యూస్)** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసుకోవాలని, నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రూరల్ ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం నీలగిరి సంఘం నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. దీంతో నీలగిరి సంఘం పసుపుమయంగా మారింది. ఆయనకు నీలగిరి సంగం ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా జన నీరాజనాలతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకచేత్తో పది రూపాయలు ఇచ్చి మరో చేత్తో వందరూపాయలు లాక్కునే ఈ వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఇష్టారీతిన కరెంటు ఛార్జీలు, నిత్యావసర ధరలు పెంచి సామాన్య, మధ్యతరగతి ప్రజలను ఈ వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పీల్చి పిప్పి చేసిందన్నారు. వృద్దులకు, వితంతువులకు పెన్షన్లు పంపిణి చేసే విషయంలో కూడా వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ బుధవారం రోజున చేసిన



శవరాజకీయం ఈ రాష్ట్ర ప్రజలందరూ కళ్లారా చూశారని ఆయన పేర్కొన్నారు. ఎవరెన్ని డ్రామాలు ఆడినా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే వృద్దులకు, వితంతువులకు నెలకు 4వేల రూపాయల పెన్షన్ నేరుగా ఇంటింటికి వచ్చి అందిస్తారని ఆయన పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ లో ఎన్నిక ఏకపక్షంగా ఉండబోతుందని, నెల్లూరు రూరల్ లో టీడీపీ కూటమి అభ్యర్థిగా చరిత్ర సృష్టించే అతిపెద్ద మెజారిటీతో గెలవబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, తాటి వెంకటేశ్వర్లు, దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, చిట్టిబాబు, పలువురు టిడిపి జిల్లా నేతలు పాల్గొన్నారు

## వైయస్సార్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పట్టణంలో మేకపాటి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదగా వైఎస్ఆర్సిపి నూతనపార్టీ కార్యాలయమును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేసి వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని అధికారంలో తేవాలని సూచించారు. అలాగే ఆరో తేదీ కావల్ లో జరుగు జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్రను కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఎంపీ విజయసాయి రెడ్డి మన జిల్లాకు ఎంపీ అభ్యర్థిగా నిలబడడం మా అదృష్టమని అన్నారు. జగన్మోహన్ రెడ్డి మనకోసం ఒక ప్రత్యేక మేనిఫెస్టో తయారు చేస్తే విజయ్ సాయి రెడ్డి నెల్లూరు జిల్లా కోసం ఒక ప్రత్యేక మేనిఫెస్టో తయారు చేస్తున్నారని అన్నారు. ఆ మేనిఫెస్టో



ద్వారా నెల్లూరు జిల్లా అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన అన్నారు
అలాగే వింజమూరుకి అధికారంలో ఒక రాగానే సమ్మర్ స్టోరేజ్ చేసిన కచ్చితంగా సాధిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట వింజమూరు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రేవనూరు శ్రీనివాసరెడ్డి, జడ్పిటిసి బాలకృష్ణారెడ్డి, ఆణింగి రమణయ్య, గణపం రమేష్ రెడ్డి, పల్లాల ప్రసాదు, పల్లాల కొండారెడ్డి, మలిరెడ్డి విజయకుమార్ రెడ్డి, సర్పంచ్ నల్లగొండ సృజన, కర్నాటి ప్రభాకర్ రెడ్డి, జూపల్లి రాజారావు, తాడిచెట్ల కాలేశా తదితరులు ఉన్నారు.

# ఈ ఎన్నికల్లో గెలుపు మనదే - వి.పి.ఆర్.



తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను ఘనంగా సత్కారస్తున్న దృశ్యం.



ప్రజలకు విజన్ గుర్తును చూపిస్తున్న ఆనం రామనారాయణ రెడ్డి.



భారీ ర్యాలీ



ఆనం రామన్న ఎన్నికల పాటల సి. డి. ఆవిష్కరణ



తెలుగుదేశం పార్టీ లో చేరిన కార్యకర్తలు

**- భారీ ర్యాలీతో ఉర్రూతలూగిన సంగం..**

**- నాయకులు, కార్యకర్తలతో జనసంద్రమైన సభా ప్రాంగణం**

**- వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆనం రామానారాయణరెడ్డికి ప్రజల నీరాజనాలు**

**- ఈ ప్రాంత అభివృద్ధే మా ఉమ్మడి లక్ష్యం.**

సంగం (మేజర్ న్యూస్ )సంగం జనసంద్రమైంది. నెల్లూరు ఎన్‌డీఏ ఎంపీ అభ్యర్థి శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు, ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిగారి రాకతో పరవళ్లు తొక్కింది. గురువారం సంగంలో జరిగిన ప్రజాగళం సభ ఆధ్యంతం ఉర్రూతలూగిందింది. భారీగా తరలివచ్చిన మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలతో సంగం నిండిపోయింది. ముందుగా సంగం ప్రాంతానికి చేరుకున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారికి, ఆనం రామనారాయణరెడ్డిగారిని నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హైవే నుంచి సభా ప్రాంగణం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. దాదాపు 500 బైక్ లతో నిర్వహించిన ర్యాలీ ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. భారీ గజమాలలతో తమ అభిమాన నాయకులను ఘనంగా సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో అన్ని స్థానాల్లో ఉమ్మడి అభ్యర్థులు తప్పకుండా గెలుస్తారని ఆయన చెప్పారు. మహాత్మా గాంధీజీ గారిని రథంపై ఊరేగించిన ప్రాంతం ఇది అని గుర్తు చేశారు.అలాంటి ప్రాముఖ్యత ఉన్న సంగంలో ఎన్నికల సభ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది ఎన్నికల సభలా లేదని, విజయోత్సవ సభలా ఉందన్నారు. తమకు ఇంత గొప్ప స్వాగతం పలికిన సంగం వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో తప్పకుండా ఆత్మకూరు ఎమ్మెల్యేగా ఆనం రామనారాయణరెడ్డిని, ఎంపీగా తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆనం రామనారాయణరెడ్డిఅనుభవం ఉన్న వ్యక్తి అని, అలాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా గెలిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ఆత్మకూరు ప్రాంత అభివృద్ధే మా లక్ష్యమని వివరించారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ఇక్కడ ఎలాంటి పనులు జరగలేదన్నారు.అనంతరం ఆనంరామన్నారాయణ రెడ్డి మాట్లాడుతూ వైస్సార్సీపీ ప్రభుత్వం రైతుంగాన్ని సర్వ నాశనం చేసిందన్నారు. తాను మంత్రి గా ఉన్నప్పుడు విద్య, వైద్యం, త్రాగునీరు కి ప్రత్యేక శ్రద్ద తీసుకుని సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. సంగం కి ఐ. టి. ఐ కళాశాల ని తీసుకొచ్చి స్థలం కేటాయిస్తే, ఇప్పుడు రిబ్బన్ లు కత్తిరించడం జరుగుతుందన్నారు. తాను హైవే లో వస్తుంటే పెద్ద పెద్ద కొండలు కనిపించేవని, ఇప్పుడు ఆ కొండలను వైస్సార్సీపీ నేతలు పిండి చేయడం దారుణమన్నారు. తాను ఆత్మ కూరు ని ఏవిదంగా అభివృద్ధి చేసానో మీ అందరికి తెలుసనీ గుర్తు చేశారు. పార్టీ లో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఆత్మకూరు నియోజకవర్గం ఏవిదంగా అభివృద్ధి చెందుతుందో మీరే చూస్తారని ప్రజల కు హామీ ఇచ్చారు. మధ్యతరగతి రైతాంగాన్ని అన్నీ విధాలుగా ఆదుకొంటా మన్నారు.టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి సమక్షం లో వైసీపీ నుండి 500 మంది ముఖ్య నాయకులు టీడీపీ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా టీడీపి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎంపి ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తమను గెలిపించాలని ప్రజలను కోరారు.మంచి పాలన అందించే నాయకులను ఎన్నుకోవాలని,దోపిడీ చేసే వారిని తరిమికొట్టాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆనం కైవల్యా రెడ్డి,ఆనం రంగమయూర్ రెడ్డి,కిరాక్ ఆర్పీ,కర్నాటి రవీంద్రా రెడ్డి,కోటు కరుణాకర్ రెడ్డి,సర్పంచ్ ఆనం ప్రసాద్ రెడ్డి,షేక్ బాబు, సూరా శ్రీనివాసులు రెడ్డి, శేఖరయ్య,కాకు మధు,రఘురామయ్య, శ్రీనివాసులు యాదవ్,శ్రీనివాసులు రెడ్డి,బీజేపీ నాయకులు కర్నాటి ఆంజనేయులు రెడ్డి,కాకు విజయ లక్ష్మి,మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

# అరాచక పాలనకి రోజులు దగ్గర పడ్డాయి

**- జగన్‌ని ఇంటికి పంపేందుకు ప్రజలందరూ సిద్ధం**

**- టీడీపీ ఉమ్మడి కూటమితో ప్రజలకి ఇక అన్నీ మంచి రోజులే**

**- రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే సత్తా ఒక్క చంద్రబాబుదే**

**- యువత భవిష్యత్ చంద్రబాబే గ్యారెంటీ**

**- నిరుపేద కుటుంబంలో పుట్టా...పేదల కష్టాలు, బాధలు నాకు తెలుసు**

**- నిరుపేదలకి మంచి చేయాలన్నదే నా లక్ష్యం**

**పలికిన మాజీ మంత్రి డాక్టర్ నారాయణ**

**- నారాయణన్ని గజమాలతో సత్కరించిన నాయకులు, కార్యకర్తలు**

నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)రాష్ట్రంలో గత ఐదేళ్లుగా వైసీపీ అరాచక పాలన సాగించిందని...ఆ పాలనకి రోజులు దగ్గర పడ్డాయని... జగన్ ప్రభుత్వానికి ఇంటికి పంపించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని... మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్ సత్యనారాయణపురం 3,5వ డివిజన్ లో నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీగా టీడీపీలోకి చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమానికి నారాయణ, ఆయన కుమార్తె సింధూర పొంగూరులు ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా శోభన్, సుబ్బారెడ్డి, రమణారెడ్డి, నారాయణరెడ్డి, శివయాదవ్, కేవీఆర్ యాదవ్, ఎస్‌వీఆర్ యాదవ్, సత్యం, శీనయ్య వారి మిత్ర బృందం మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికి నారాయణ పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచితస్థానం...గౌరవం ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ముందుగా డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్.. మున్సిపల్ మాజీ ఛైర్మపర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగరాధ్యక్షుడు మామిడాల మధుతోపాటు టీడీపీ ముఖ్యనేతలతో కలిసి డివిజన్‌కు విచ్చేసిన నారాయణకు టీడీపీ శ్రేణులు, స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలుకుతూ అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. చేరికల కార్యక్రమంలో వేదికపైన నారాయణను మిత్ర బృందం గజమాలతో సత్కరించింది. పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలి రావడంతో... సత్యనారాయణపురం కోలాహలంగా మారింది. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ... శోభన్, సుబ్బారెడ్డి, రమణారెడ్డి, నారాయణరెడ్డి, శివయాదవ్, కేవీఆర్ యాదవ్, ఎస్‌వీఆర్ యాదవ్, సత్యం, శీనయ్య వారి అనుచరులు వందలాది మంది తెలుగుదేశం పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. పాత, కొత్త నాయకులు, కార్యర్తలందరం కలిసి పని చేస్తామని... అందరి కృషితో... 2024లో తెలుగుదేశం పార్టీలో ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో అరాచక పరిపాలన కొనసాగిందని ప్రజలందరికి తెలుసన్నారు. ఏ పేపర్...ఏ టీవీ...ఎక్కడ చూసినా...వైసీపీ దౌర్జన్యాలు, అరాచకాలే కనిపిస్తున్నాయన్నారు. అక్రమ కేసులు, ఆస్తులు ధ్వంసం చేయడం ఇలా ఎన్నో రకాలుగా ప్రజల్ని వైసీపీ నాయకులు భయ భ్రాంతులకు గురి చేశారన్నారు. 2014 నుంచి



2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో నేను మంత్రిగా ఉన్న సమయంలో ప్రజలందరూ ప్రశాంతంగా ఉన్నారని గుర్తు చేశారు. అసలు ఈ రోజు మనమందరం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేదా అన్నది పెద్ద ప్రశ్నగా మారిందన్నారు. ప్రజలు ఐదేళ్లకొక సారి నాయకుల్ని ఎన్నుకుంటారని...వాళ్లు సక్రమంగా పరిపాలన సాగించకపోతే వారిని సాగనంపుతారన్నారు. ఆ ఉద్దేశంతోనే ఏ నాయకుడైనా ఎంతో జాగ్రత్తగా ప్రజలకు సేవ, యువత భవిష్యత్, సంక్షేమాలు చేస్తూ...పరిపాలన సాగిస్తారన్నారు. రాష్ట్రంలో డెవలప్ మెంట్ జరిగితేనే...పిల్లల భవిష్యత్ బాగుంటుందన్నారు. నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేయడంతోపాటు... నిరుపేదలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఎంపీగా వేమిరెడ్డి గెలిస్తే...కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంతోపాటు...నేను గెలిస్తే...రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి... నెల్లూరు నగరాన్ని నెం.1 స్మార్ట్ సిటీగా చేసి చూపిస్తామని అలాగే... నిరుపేదలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తామని చెప్పారు. యువతకి, మహిళలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువస్తామని పేర్కొన్నారు. నేను, వేమిరెడ్డి డబ్బులు సంపాదించుకోవడం రాజకీయాల్లోకి రాలేదని... ప్రజా సేవ చేసేందుకే మేమిద్దరం రాజకీయాల్లోకి వచ్చామని తెలిపారు. ప్రజలందరూ ఆలోచించి...మీ అమూల్యమైన ఓటుని సైకిల్ గుర్తుపై వేసి...మా ఇద్దరిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజల్ని అభ్యర్థించారు.